
# కండక్టరు- కలెక్టరు



మోర్తల గోపాలరెడ్డి

"గవర్నరు! టైం అవుతున్నట్టుంది" అన్నాడు శ్రీనివాసులు తనవాచీ చూసుకుంటూ.

"ప్యాసెంజర్లు కూడాగోల మొదలు పెట్టారుసార్" అంటూ ఆరిపోయిన బీడీ ముక్కను నేలకేసికొట్టి బస్‌వైపు నడిచాడు వరహాలు.

"ఎక్కండెక్కండి, బస్సు బయలుదేరుతుంది" అంటూ శ్రీనివాసులుప్యాసెంజర్లను లెక్కపెట్టి, ఒకరిద్దరు తక్కువ వుండటంవల్ల గణగణమని బెల్‌కొట్టాడు కొద్దిదూరంలో తీరిగ్గాకూర్చుని జ్యోతిలక్ష్మిని, పాకిస్తాన్‌ను కలగా పులగంగా మాట్లాడుకుంటున్న యిద్దరు పెద్దమనుషులు ఆయాసంతో పరుగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కారు "రైట్ రైట్" అన్నాడు శ్రీనివాసులు.

వరహాలు సెల్ఫ్ మోగించి యింజన్ స్టార్టుచేశాడు. ఒక్కసారి వెనక్కూగింజ కుదిపి ముందుకు కదిలింది బస్సు.

టిక్కెట్లు యివ్వాల్సిన వాళ్ళకి టిక్కెట్లు యివ్వసాగాడు.

'పాపకు టిక్కెట్టు తీసుకోవాలిసార్'

"అదేమిటయ్యా అలా అంటావ్? మా పాపకు యింతవరకెప్పుడూ టికెట్ కొనలేదు అన్నాడు ఆ పెద్దమనిషి. వొళ్ళో వున్న పాపను యింకొంచెం గట్టిగా పట్టుకుని.

"యిప్పుడు కొనాలిసార్."

తలేవాడివేనే. చిన్నపిల్లకు టిక్కెట్ ఏమిటయ్యా?"

పాప చదువుతున్న కథంచేసినహాళ్ళ చూసి శ్రీనివాసులు నవ్వుకున్నాడు.

"నీకెన్నేళ్ళు పాపా?"

"పది తొత్రిపక్కనుండిలోంచిము క్క సరిగా చెప్పేసి పుస్తకంలో మొహం పెట్టేసుకుంది.

"దానికేం తెలుసు? అసే"

బస్సులో జనమంతా గొల్లుమని నవ్వటంతో అతను చిన్నబుచ్చుకున్నాడు.

"అబద్ధం ఆడినా అతికినట్టుండాలి సార్" అంటూ శ్రీనివాసులు టికెట్ పంచ్‌చేశాడు. బ్యాగ్‌లో వున్న క్యాష్ లెక్కపెట్టుకుంటున్న శ్రీనివాసులు దృష్టి ఎదురుగా కూర్చునివున్న లావుపాటివ్యక్తి మీద పడింది. అతనినోట్లో చుట్ట దివిటీలా వెలిగిపోతూచిన్నచిన్నపొగమేఘాల్ని సృష్టించసాగింది. అతని చుట్టుపక్కల వున్నవాళ్ళు ముక్కులకు కర్చీఫులు అడ్డుపెట్టుకోవటం చేత్తోపొగను విసురుకోవటం, అబ్బబ్బ అనుకోవడం వగైరాలు చేయటం అతను చూస్తూ, నవ్వుకుంటూ రెట్టింపు ఉత్సాహంతో తనపని తాను చేసుకుపోతున్నాడు.

"సార్ దయచేసి మీచుట్ట పారేయండి" అన్నాడు శ్రీనివాసులు.

ఆ పెద్దమనిషి ఓసారి శ్రీనివాసుల్ని వింతగా చూసి నోట్లోవుమ్మి తుపుక్కున అక్కడే ఊశాడు.

"మీరుచుట్ట పారేయాలి. బస్సులో యిలా వుమ్మి వేయకూడదు" అన్నాడు శ్రీనివాసులు కొంచెం కోపంగా.

"నే చుట్టతాగితే నీకేటయిందంట?"

"బస్సులో తాగకూడదు."

"అట్టాగని రూలేటన్నా వుందేటి?"

"కొంచెం తలపైకెత్తి చూస్తే కనిపిస్తుంది."

అతను బోర్డుచూసి "వద్లేసులే" అన్నాడు తేలిగ్గా.

"కండక్టరూ ఏదో పోనీవయ్యా పెద్దవాడు తాగితే తాగనీ"

"వీల్లేదండి ముందు ఆ చుట్ట పారేయాల్సిందే."

"అతనెవరో నీకు తెలుసా?"

"ఊహూ"

"యమ్మెల్లే గారయ్యా"

"అసెంబ్లీలో యమ్మెల్లే. అక్కడ

తాగుతుందండి. పబ్లిక్ బస్సులో అంతా ఒక్కటే" అంటూ శ్రీనివాసులు బెల్ కొట్టడంతో బస్సు ఆగింది.

"ఏమిటిగురూ" అంటూ వరహాలు వచ్చాడు.

"బస్సులోచుట్ట తాగుతున్నారుఆయన గారు. పారేయమంటే వినటంలేదు"

"మీ కండక్టర్లకి పెద్దంతరం, చిన్న తరం తెలీదేటయ్యా? నువ్వన్నా చెప్పు కాస్త" అన్నాడు యమ్మెల్లేగారు.

"వారంతే సార్, రూలంటే రూలే. బ్రహ్మదేవుడు చెప్పినా వినరు. చాలా స్ట్రిక్" అన్నాడు వరహాలు.

"అది పాయింటేసనుకో. మాలాంటోళ్ళకి కూడా రూల్సా? మామూలోళ్ళయితే అనుకోవచ్చు."

"అయ్యా యిక్కడ అందరూ సమానమే. ఇదిపార్లమెంటు కాదు. మీరు ముందు ఆ చుట్టపారేసేంతవరకూ బస్సు కదలదు" అన్నాడు శ్రీనివాసులు.

"పారేయ రాదటయ్యా"

"ఇలాంటి సివిక్స్ సెన్స్ లేనివాళ్ళంతా మన నాయకులండి. అందుకే మనదేశం యిలా అఘోరిస్తోంది."

"ఈ రోజుల్లో మంత్రులంగోడు వినే వాడులేడు. ఇహ బోడి యమ్మెల్లేఎంత?"

"అయిన్నె? దిగమనవయ్యా కండక్టరూ"

"యమ్మెల్లే డౌన్ డౌన్"

"అసలు టిక్కెట్టు కొన్నాడా అని"

బస్సులోప్రతివాడుతనమీదకామెంట్ చేయడంతో పాపం యమ్మెల్లేగారుదిక్కు తచ్చి సగంకాలిన చుట్టనుబయటికిపారేసి యిదే మా అసెంబ్లీ అయితేనా అను కుంటూ కసిగా పళ్ళు కొరుక్కున్నాడు. ఈ కండక్టరుగాడి పనిపట్టాలి. యమ్మెల్లే లంటే అల్లాటప్పాలనుకున్నారులావుంది అనుకున్నాడు.

జరిగిందంతా మర్చిపోయిన బస్సు నిర్మలంగా కదిలింది. పట్టుమని పదిఫర్లాంగులయినా పోకముందే రోడ్డుకుఅడ్డంగా నిలబడి ఓ వ్యక్తి రెండుచేతులు ఊపుతున్నాడు. అతనికి కొంచెం దూరంలో రోడ్డుప్రక్కన వున్న చింతచెట్టుకు గుద్దుకుని తిరగబడి పోయివున్న ఫియట్ కనిపించిన వరహాలుకు ఏదో యాక్సిడెంటు జరిగి వుంటుందనిపించి బ్రేకు వేశాడు.

"ఏమిటయ్యా?" అడిగాడువరహాలు.

"కారు యాక్సిడెంటయింది. కలెక్టరు గారికి బాగా గాయాలు తగిలాయి. అర గంటనుంచి చూస్తున్నాను బస్సుకోసం. వారిని బస్సులో ఎక్కించుకుని హైదరాబాదు చేర్చాలండి" అన్నాడు బంట్రోతు.

"ఖాళీలేదయ్యా. మధ్యలో ఏ. బి. వస్తాడు" అన్నాడు శ్రీనివాసులు,

"అదేంటిసార్. అలాఅంటారు. కలెక్టరుగారి పరిస్థితి చాలాసీరియస్ గా ఉంది అందోళనగా చూశాడు బంట్రోతు."


Grams : LAMBRETTA Phone ; 33498

*With the best compliments from*

**UNITED SALES & SERVICE**
**(HYD.) Co.,**

*Distributors for :*

LAMBRETTA Scooters, ALMONARD Fans and Dealers for ARCO Air Conditioners

"UNITED HOUSE"
5-9-101/3, Public Garden Road,
*HYDERABAD-1*

Book for your Lambrettas for early delivery.

"ఏమీ లేదయ్యా. వెనకమనో ట్రాఫిక్ వస్తోంది"

"కలెక్టరుగారిని ఎక్కించుకోవయ్యా. ఆయన కండిషన్ బాగోలేదంటున్నారు. చెకింగ్ యిన్‌స్పెక్టరొస్తే మేంచెప్తాంలే" అంటూ ప్రయాణీకులంతా హామీ యివ్వడంతో శ్రీనివాసులు అంగీకరించాడు.

నలుగురు మనుషులు కలెక్టరుగారిని మోసుకొచ్చారు బస్‌లోకి. పెద్దసీట్లో కూర్చున్నవాళ్ళంతా లేచారు. కలెక్టరుగారిని అక్కడ పడుకోబెట్టారు. దెబ్బలు బలంగా తగలటంవల్ల మగతగా వున్న కళ్ళతో ఒకసారి ఆయన బస్సులో వున్న ప్రయాణీకుల్ని చూశాడు. తనకు దగ్గరగా నిలబడి టికెట్ పంచ్ చేస్తున్న శ్రీనివాసులుమీదికి ఆయనదృష్టి మళ్ళింది. ఇతన్నెక్కడో చూశాను, ఎప్పుడు, ఎక్కడ, అన్న ప్రశ్నలు ఆయన మస్తిష్కంలో ప్రతిధ్వనించసాగాయి. మెరుపులాగా ఏదో జ్ఞాపకం మనసులో మెరిసి అంతలోనే మాయమవుతోందే తప్ప నిలకడగా ఆలోచన నిలవడం లేదు. ఎప్పుడు? ఎక్కడ? అనుకుంటున్న కలెక్టరుగారి కళ్ళు మూతలు పడుతుండగా కండక్టరు కరకుతనం, నిజాయితీని గురించి పాసెంజర్లు చెప్పుకుంటున్న మాటలు ఆయనకు అస్పష్టంగా వినిపించాయి.

బస్సు హైద్రాబాదు చేరుకునేసరికి వాలుగయింది.

ఓ టాక్సీలో కలెక్టరుగార్ని తీసుకెళ్ళారు బంట్రోతు.

టికెట్లు క్యాష్ లెక్కచెప్పి బట్టలు మార్చుకొని శ్రీనివాసులు ఇంటికి వెళ్ళాడు.

"పిల్లలింకా స్కూలునుండిరాలేదా?"

పిల్లాడికి పాలిస్తున్నభార్య "రాలేదు" అంది.

చొక్కా విడిచి కొంకెకు తగిలించి, అతుకుల చొక్కా తొడుక్కున్నాడు. తన కష్టాలా ఆ చొక్కాకు లెక్కలేనన్ని అతుకులు అనుకుని విరక్తిగా నవ్వుకున్నాడు.

"పాలవాడు, కిరాణావాడు పొద్దున వచ్చిపోయారు. ఇంటాయన ఇల్లు ఖాళీ చేయమంటున్నాడు."

"ఇంట్లో అడుగుపెట్టానో లేదో అప్పుడే నీ వెధవగోలమొదలు పెట్టావు. పోనీ, చావనా? పొద్దస్తమానూ చాకిరీ చేసి అలసిపోయి యింటికొస్తే నీ ఏడుపొకటి"

"మరేం చెయ్యమంటారు? ఇంటికొచ్చి వాళ్ళంతా నానా అల్లరి చేస్తున్నారు"

"కట్ట కట్టుకుని అందరం ఎందులోనన్నా పడి చద్దాం. పీడా విరగడయిపోతుంది." చేతిలోవున్న పుస్తకం విసురుగా గోడకేసి కొట్టాడు.

కుక్కి మంచంమీద పడుకున్న శ్రీనివాసులుకు పిల్లల అరుపులు వినిపించాయి.

కిలకిలమంటూ పదేళ్ళనుండి ఐదేళ్ళ వరకూ వైజువారీగా వున్న ముగ్గురు – ఇద్దరాడ ఒక మగ పిల్లలు "నాన్నొచ్చాడు" అంటూ శ్రీనివాసుల్ని చుట్టుకున్నారు ఈగల్లా.

"పో. ఇక్కణ్ణుంచి దరిద్రపుసంత" కోపంగా అరిచాడు.

భయంభయంగా చూసి వాళ్ళు లోపలికెళ్ళారు.

"పాడుకొంప" అనుకుంటూ తుంటి చెప్పులు వేసుకుని యింట్లోంచి బయటికొచ్చాడు. క్షోభతో ఉష్మతో వచ్చిన బాధకు వీధిలోకిపోయిన శ్రీనివాసులు కనిపించక కన్నీళ్ళు చేత్తో తుడుచుకుని "నాకు చావన్నారాదు. ఆయన్ని వేధించుకు తింటున్నాను" అనుకొని కుక్కిమంచంమీద కూలబడింది.

వీధిలో నడుస్తున్న శ్రీనివాసులి అంతరంగంలో పొగలాంటి స్మృతులు కదిలాయి. హైస్కూలు రోజులు, కాలేజీ రోజులు నెమరువేసుకోసాగాడు. ఆ రోజుల్లో తనెంత చురుకుగా వుండేవాడు, ప్రతి సబ్జెక్టులో మాటికి తొంభయి మార్కులు తేలిగ్గా తెచ్చుకునేవాడు. ఎప్పుడూ కథలు చదివేవాడు. పుస్తకాల పురుగు అనేవారు తను నవ్వుకునేవాడు. యస్సెల్సీ పరీక్షలో రాష్ట్రానికి ఫస్టున వచ్చాడు. ఇంటర్లో యూనివర్సిటీ ఫస్టు. నాన్న ఎంత సంతోషించాడు. నువ్వు కలెక్టరవ్వాలిరా అంటూ కలలుకంటూనే నాన్న కన్నుమూశాడొక అర్ధరాత్రి


నూతన సంవత్సర పండుగ సందర్భమున
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వకముగా శుభాకాంక్షలు
అందచేయుచున్నాము.

శ్రీ బాలాజీ సిల్కు ప్యాలెస్

మెయిన్ రోడ్డు — గుడివాడ.

ప్రొప్రయిటరు;
గుత్తా వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్సు

ఎవరికీ చెప్పకుండా. ఇంటరయ్యాక ఇంట్లోనే వుండిపోయాడు. నాన్న విడిచి పెట్టిన కుటుంబభారాన్ని మోయాలిగనుక. ఒంటరివాడ్నిచేసి అమ్మకూడా నాన్నను చేరుకుంది. ఎలాగయినా నాన్న కలల్ని యధార్థంచేసి నాన్న ఆత్మకు సంతృప్తి కలిగించాలనుకున్నాడు. ఎలాగైనా తను కలెక్టరవ్వాలి. ఆ పట్టుదలవల్లనే ప్రైవేటుగా బియ్యేకు కట్టాలనుకున్నాడు. పుస్తకాలు కొనుక్కునే స్తోమతు లేక ప్రతిరోజూ లైబ్రరీకి వెళ్ళి తిండీ నిద్రా మర్చిపోయి రేయింబవళ్ళు అక్కడే కూర్చుని నోట్సులు వ్రాసుకునేవాడు. తను కలెక్టరవ్వాలనే లక్ష్యం నిరంతరం తన గుండెల్లో మెదిలేది. వందరూపాయలు అప్పుచేసి పరీక్షలు రాయడానికి భోపాల్ వెళ్ళాడు. పరీక్షలన్నీ బాగా రాశాడు. ఆఖరు పరీక్ష అయిన ఎకనమిక్స్ థియరీ తనకిష్టమైనా రాదుహారు చేసింది .... అందరిముందు దోషిలా నిలబడ్డాడు ..... తలెత్తలేకపోయాడు....తనలా చేయకుండా వుండాల్సింది....తన మంచితనమే తన భవిష్యత్తును నిలువునా దహించివేసింది .... తను అలా చేయకుండా వున్నట్లయితే ....కలెక్టరయ్యేవాడు....తనేం చేశాడని? అది తనతప్పా? తనేం తప్పు చేయలేదు? ముమ్మాటికి అది తన తప్పు కాదు ....

"కొంచెం చూసి వదవ్వయ్యా" రిక్షావాలా అరుపుకు శ్రీనివాసులి ఆలోచనలు ఎక్కడికక్కడ టక్కున తెగిపోయాయి

వుడిపిహోటల్లోకి వెళ్ళి ఇడ్లీ సాంబారుకు ఆర్డరిచ్చాడు. ఒకఇడ్లీతో సాంబారు పూర్తిచేసి మిగిలిపోయిన ఇడ్లీ కొరకు మరోసారి సాంబారు పట్రమ్మన్నాడు. వేడివేడి సాంబారుతో ఆ ఇడ్లీ తిని రెండుగ్లాసుల నీళ్ళుతాగి ఇరవై పైసలిచ్చి చెల్లించి బయటపడ్డాడు కండక్టర్ శ్రీనివాసులు.

యాక్సిడెంటుకో తగిలిన దెబ్బలు నయమవడంవల్ల కలెక్టరు రాజరత్నం రివాల్వింగ్ కుర్చీలో కూర్చుని లైఫ్ మ్యాగజైన్ తిరగేస్తున్నాడు. బాదాంఖీర్ గ్లాసుతో నౌకరువచ్చి గ్లాసు టేబిల్‌మీద పెట్టి ఎయిర్‌కూలర్ ఆన్‌చేశాడు.

"అమ్మగారింకా రాలేదా?"

"క్లబ్బులో మీటింగుందట. తనకోసం కాచుకోవద్దని ఫోన్‌చేశారండీ"

"సరే" పాటర్దేసివ్వు తీసుకున్నాడు. చేతులు పేజీలు తిప్పుతున్నాయి మనసంతా ఆ కండక్టర్ చుట్టే తిరుగుతోంది, ఎవరతను? ఎక్కడ చూశాడు? ఎప్పుడు చూశాడు? ఎక్కడో చూశాడు? ఎప్పుడో చూశాడు? ఎప్పుడు? ఎక్కడ? నాలుగు రోజులనుంచి ఆలోచిస్తున్నాడు. బుర్ర


With the Best Compliments of : Phone : 32265

Fancy Gold Covering Works. 2/1-A, Narayana Mudali Street, MADRAS-1

Manufacturers of . 22 Ct. Gold Covering Jewellery.




Retail Shops :

Fancy Gold Covering works | 539, Pycrofts Road, Triplicane, | Madras - 5.

Geeta Gold Covering works | 179, R.K.M-Road, Mylapore, | Madras - 4

Geeta Gold Coveringworks | 24, Rangarathan St. T. Nagar | Madras - 17

దెబ్బతిందేతప్ప అంతుచిక్కడం లేదు. మ్యాగజైన్ పక్కలపారేసి, కళ్ళు మూసుకుని కుర్చీలో జారగిలబడి రెండు చేతులతో కణతలు పట్టుకున్నాడు.

"యస్! అతనే! మైగాడ్!" అనుకుని వులిక్కిపడి లేచాడు

త్వరత్వరగా తనడ్రాయింగ్‌రూములో కెళ్ళి టెలిఫోన్ డైరెక్టరీ తీసుకుని ఒక నెంబర్ వెతికి డయల్ చేశాడు

"యస్సెస్....రాజరత్నంస్పీకింగ్.... సెంట్రీ.... ఈ నెల ఆరోతేదీ సాయంత్రం వరంగల్‌నుండి హైదరాబాదువచ్చిన బస్ కండక్టరు అడ్రసు కావాలి.... అదేం లేదు.... నోనో... ఏమండి" లెటర్ హెడ్ మీద అడ్రసు రాసుకుని ఫోన్ పెట్టేశాడు.

హమ్మయ్య అని నిట్టూర్చి ఐదు నిమిషాల్లో డ్రెస్ చేసుకున్నాడు. అడ్రసు కాగితం కోటుజేబులో పెట్టుకున్నాడు. పోర్టికోలోకి వచ్చాడు. అతనింటికి తనే వెళ్ళాలా? డ్రైవర్నిపంపి వెంటపెట్టుకు రమ్మంటే? కాదు తనే స్వయంగా వెళ్ళాలి.

రాజరత్నాన్ని చూసి అదరా బదరా యూనిఫారం సర్దుకుని లేచాడు డ్రైవర్.

"నేనే నడుపుతా" నే అంటూ పోర్టికోలో వున్న ఎంబాసిడర్ స్టార్టు చేశాడు.

చిక్కడ్‌పల్లి చీకటిసందుల్లో కుప్పిగంతులు పడుతున్న ఆ పెంకుటింటి అడ్రస్ కనుక్కోవడానికి రాజరత్నానికి చాలా కష్టమయింది.

కారాపి గుమ్మంవద్దకొచ్చాడు

రెండుసార్లు తలుపుతట్టి "మిస్టర్ శ్రీనివాసులూ" అని పిలిచాడు.

వంటింట్లో వున్న రాధ చీరె కొంగు చుట్టుకుని "ఎవరూ" అంటూ వచ్చి గుమ్మానికి అవతలే నిలబడిపోయింది ఖరీదైన సూటులో నిలబడివున్న వ్యక్తిని చూసి కొంచెం కంగారు పడింది.


"ఎవరు కావాలండీ?"

"శ్రీనివాసులుగారు లేరాండీ?"

"డ్యూటీకెళ్ళారు"

"ఎప్పుడొస్తారు?"

రేపు వుదయం"




"రాగానే నా దగ్గరి ఒకసారి రమ్మని చెప్పండి వస్తాను "నమస్తే" అంటూ తన విజిటింగ్ కార్డుయిచ్చి వెనుదిరిగాడు

చేతిలోవున్న కార్డులో – రాజరత్నం, ఐ. ఎ. ఎస్. కలెక్టర్ – అని వుంది. అంత గొప్ప వ్యక్తికి తన భర్తతో ఏం పని అని రాధ ఆశ్చర్యంగా అలానే నిలబడిపోయింది. వంటింటి గొడవ మర్చిపోయి.

మర్నాడు వుదయం శ్రీనివాసులు రాగానే ఆ కార్డుయిచ్చి, ఆ మనిషి సూటునగతి, కొత్తకారు సంగతి చెప్పింది.

నిజాయితీగా వుండేవాళ్ళకు యిలాంటి ఆహ్వానాలు మామూలేలే. ఆ మధ్య అతన్ని బస్సులో ఎక్కించుకోనన్నాను. తన అధికారదర్పంతో బెదిరించడానికి పిలిచివుంటాడు. వెళ్ళొస్తాను

శ్రీనివాసు ఆ బంగళా కనుక్కోవటానికి అట్టే కష్టపడాల్సిన అవసరంలేకపోయింది. యాష్‌కలర్ స్నోసెం పెయింట్‌తో మెరిసిపోతోంది ఆ బంగళా. గేటు దగ్గరున్న గుర్ఖా ఆ కార్డు చూసి సాదరంగాలోపలికి తీసుకెళ్ళాడు ఇంటిముందు రకరకాల పూలమొక్కలు అద్దాల కిటికీలు రంగురంగుల డ్రేప్స్ ఖరీదైన ఫర్నీచర్, అందమైన చాండిలియర్స్. శ్రీనివాసులు అంత అధునాతనమయిన యిల్లు జన్మలో చూసివుండకపోవడమే కాకుండా అసలలాంటి యిళ్ళు వుంటాయని కూడా అనుకోలేదెప్పుడూ తనూ కలెక్టరయివుంటే యిలాంటి యింట్లో వుండి వుండేదేమో! సోఫాలో కూర్చోవడమా మానడమా అనుకుంటుండగా రాజరత్నం వచ్చాడు రాజరత్నాన్ని చూసి "నమస్తే సార్" అన్నాడుమర్యాదకోసం.

పెరిగిన జుట్టు మాసినగెడ్డం చిరుగులుపడ్డ కాటన్‌షర్టు మాసిపోయి వుండడంవల్ల రంగు తెలియని కాకీ డ్రాయర్‌ప్యాంటూ, గుంటలుపడ్డ కళ్ళు – తనముందు కనిపిస్తున్న శ్రీనివాసుల్ని చూడగానే రాజరత్నం మనసు ద్రవించింది.

"రండిరండి" అంటూ శ్రీనివాసులి భుజంమీద చెయ్యివేసి లోపలికి తీసుకెళ్ళాడు జిల్లాకలెక్టరు తననంత ఆప్యాయంగా లోపలికి తీసుకెళ్ళడం శ్రీనివాసులికి విస్మయం కలిగించింది

"కూర్చోండి" అతను చూపించిన కుషన్‌సోఫాలో కూర్చున్నాడు.

ఫ్రిజ్ లోంచి రెండు ఐస్‌క్రీములు తెచ్చి "తీసుకోండి" అంటూ ఒకటి శ్రీనివాసులికి యిచ్చాడు. శ్రీనివాసులికంతా చిత్రంగా వుంది. అతనెవరో కూడా తనకు తెలీదు తననింత గౌరవంగా చూస్తున్నాడెందుకు? ఇతన్నేమి తప్పుగా అంచనా

వేసినట్టు అనిపిస్తోంది.

"నన్ను గుర్తుపట్టారా?" రాజరత్నం కళ్ళలో ఒక విధమయిన ఆవేదన తొంగి చూసింది.

"యస్సార్ ఆ రోజు బస్‌లో మీరు ఎక్కారు."

"అది కాదు నన్ను తీక్షగా చూడండి నన్నుమీరింకా గుర్తుపట్టలేదా?" అతని మాటల్లో దాగివున్న వ్యథ శ్రీనివాసులి చెవులకు గుచ్చుకుంది.

తనెవరో తెలిసే తనింటికి వచ్చాడన్న మాట. కానీ అతనెవరో తనకు తెలియడం లేదు అతన్ని చూసినట్టుగా కూడా తన కళ్ళ జ్ఞాపకం లేదు. అతనెందుకలా బాధ పడుతున్నాడు? అతనెందుకలా కంపిస్తున్నాడు? తనను చూసి ఎందుకలా తత్తర పాటు చెందినట్టు కనిపిస్తున్నాడు? అసలు తనెందుకు రమ్మన్నట్టు?

"నేను మిమ్మల్నెప్పుడూ చూడలేదు సార్. చూసినట్టు జ్ఞాపకం కూడా లేదు."

రాజరత్నం కళ్ళజోడు తీసి టీపాయ్ మీద పెట్టి తన వొణుకుతున్న చేత్తో రాసుకున్నాడు.

"మీరు మరిచిపోయినా నేనింకా మరిచి పోలేదు. ఎస్సెస్సెల్సీ వరకు నేను కష్టపడి చదివి మంచిమార్కులు తెచ్చుకున్నాను. తర్వాత నాకు చెడుసావాసం అబ్బింది చదువంటే యింటరెస్ట్ పోయింది. ఎస్సెల్సీ రెండు సార్లుపోయింది మూడో సారి మార్కులు వేయించుకుని పాస య్యాను. ఇంటర్‌మీడియేట్‌కి వచ్చేసరికి చదువంటే అసలు ఆసక్తే పోయింది. కాపీకొట్టి ఇంటర్ పాసయ్యాననిపించాను. ప్రైవేటుగా బియ్యే పరీక్ష రాయాలని హాల్‌కి వెళ్ళాను. అన్ని పేపర్లూనూ కాపీ కొట్టాను. ఆఖరు పరీక్ష ఎకనమిక్స్ కాపీ కొట్టాలని నేను తీసుకెళ్ళిన జవాబులకు, పరీక్ష పేపర్లోయిచ్చిన ప్రశ్నలకు ఎక్కడా సంబంధం లేదు. ముచ్చెమటలు పోశాయి. ఏం చేయాలో పాలుపోలేదు నా ముందు ఒకతను కూర్చున్నాడు. తలవంచుకుని రాసుకుంటున్నాడు, అతని ఆన్సర్ పేపర్లో వున్నది వున్నట్టు కాపీ చేశాను. ఐదు ప్రశ్నలూ కాపీకొట్టాను. ఆఖరి ప్రశ్న కూడా అతని పేపరు మీద కాపీకొడుతున్న నాకు అతని దస్తూరి అర్థంకాక ఆ దిన విషన్ కొంచెం చదవండి అన్నాను. పాపం అతను చదివాడు సరిగ్గా వినిపించలేదు దయచేసి ఈ కాగితంమీద వ్రాసియివ్వండి అన్నాను. అతను భయపడ్డాడు వ్రాయలేదు అది నా చేతిలో వున్న కాగితమయిపోయింది. అతనుదిక్కుతోచక ఆ కాగితంమీదరాస్తుండగా యిన్విజిలేటర్ వచ్చి అతనిచేతిలో వున్న కాగితాన్ని తీసుకున్నాడు. నాకు భయం వేసి గబగబా నాలుగు వాక్యాలురాసి నా పేపరు యిచ్చేసి సాయంత్రం బండికి మా వూరు వెళ్ళిపోయాను. నేను బియ్యే పాసయ్యాను అతని నెంబరు అసలు పేపర్లో కనిపించలేదు. మా నాన్నగారు జరికొడుగా పదివేలు పెట్టుబడి పెట్టి కేంద్రమంత్రిగారిని ఉపయోగించుకోవడం వల్ల ఐ. ఏ. యస్.లో సెలక్టయ్యాను"

"మీరా?" అన్నాడు కొయ్యబారిపోయిన శ్రీనివాసులు.

"అవును ఆ చిన్న సంఘటన మీ జీవితాన్ని తారుమారు చేసింది. ఇది జరిగి పన్నెండేళ్ళు పైనే అయింది. నేను ఐ. ఏ. యస్. కాబట్టి రెండులక్షల కట్నం యిచ్చారు పన్నెండు యింక్రిమెంట్లు యిచ్చారు. నలుగురు పిల్లలు పుట్టారు. పదవితోపాటు బ్యాంక్ బ్యాలెన్సు పెరిగింది. నా స్టేటస్ యింత పెరిగినా ఆ సంఘటన అప్పుడప్పుడు నా గుండెలో కొంత ముల్లులా మెలికలు తిరిగి నాకు మనశ్శాంతి లేకుండా చేస్తూ వుంటుంది"

"కాపీ కొట్టానన్న నేరంవల్ల నన్ను డిబార్ చేశారు ఆ దిగులుతో మా అమ్మ చనిపోయింది. క్వాలిఫికేషన్ లేని నాకు ఉద్యోగం ఎవరిస్తారు? రెండేళ్ళు తిరిగి విసిగి యింట్లో వాళ్ళ సణుగుడంతా చూడలేక కలెక్టరాఫీసులో కలుగుతున్న నేను చివరికి అందర్నీ మాత్రం కాగితీ గాను సార్" అన్నాడు శ్రీనివాసులు పేలవమయిన నవ్వును పెదాలమధ్య అతికించుకున్నట్టు నవ్వి.

> **కొందరు మొనగాళ్ళు**
>
> సామాన్య పౌరుడు:- అయ్యా, తెలియక అడుగుతాను. తమ తమ్ముడుగారు తమ వృత్తిలో రిపోర్టరు అయ్యారుగదా. తమరింకా సర్వీసులో వున్నారు. ఒకే డిపార్టుమెంటు గదా.
>
> ఆఫీసరు:- జననం వేరు, వుద్యోగ ధర్మం వేరు. అఫీషియల్ మేటర్స్ లింకింగ్ కూడదు. అదిగాక మావాడు గట్టిమనిషి. నేను కాయపారు!
>
> సా. పౌ:- గిట్టువారి కత్తు తినే కొందరు మొనగాళ్ళులెండి!
>
> ....పుప్పాపూర్ణానందం

"నావల్ల మీజీవితం నాశనం అయిపోయింది మీలాంటి ప్రతిభయంకే పిప ర్సీ కరమయిలాంటి అన్యాయాలు జరుగుతూనే వుంటాయి" రాజరత్నం కంఠం బొంగురుపోయింది.

"పోనివ్వండి సార్"

"మిమ్మల్నిలా చూస్తుంటే నా మనసు తరుక్కుపోతోంది. నేను చేసిన పాపానికి మీకేదయినా సహాయం చేస్తే తృప్తి కలుగుతుందంటే మీరు ఒప్పుకుంటారా?"

"థాంక్స్‌సార్ నన్నిలాగే వుండిపో నివ్వండి" అంటూ లేచాడు శ్రీనివాసులు.

"వెళ్ళిపోతున్నారా?" అన్నాడు రాజరత్నం రక్తంతో తడిసినట్టున్న హృదయాన్ని చేత్తో పట్టుకుంటూ.

"వస్తానుసార్" అంటూ వికలమైన మనసుతో శ్రీనివాసులు ఆ బంగళాలోంచి బయటికి నడిచాడు.

రాజరత్నం కిటికీవద్ద నిలబడి చూడ సాగాడు. ★